

హైస్కూల్‌కు బీరువాబహూకరణ

ప్రజాశక్తి -ఐ.పోలవరం

మండల కేంద్రంలో ఉన్న జెడ్‌పి ఉన్నత పాఠశాల కు బ్యాంక్ఐ ఆఫ్ బరోడా ఐ. పోలవరం బ్రాంచ్ మేనేజర్ జోగి రవి కిరణ్ రూ.18 వేలు ఖరీదు చేసే 8 లాకర్ల బీరువా బుధవారం బహూకరించారు.గ్రామ సర్పంచ్ దంతులూరి రాఘవరాజు, హైస్కూ ల్ ఛైర్మన్ రేవు సౌరెడ్డి సమక్షంలో హెచ్‌ఎం వీధి సురేష్ బాబుకు ఈ బీరువాను రవి కిరణ్ అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ నల్లమిల్లి కొండారెడ్డి, ఎంపిటిసి సభ్యులు దంగుడుబియ్యం వెంకటరామయ్య, రాయపురెడ్డి బాబీ, జంపాసత్యనారాయణ, బాబురావు, వంశీ, ఉపాధ్యాయులు బ్యాంక్ వారిని అభినందించారు.



బీరువా అందజేస్తున్న రవికిరణ్

వరద బాధితులను ఆదుకునేందుకు చర్యలు

ప్రజాశక్తి-యంత్రాంగం

కొద్దిరోజులుగా ఉగ్రరూపం దాల్చిన గోదావరి వరద బుధవారం తగ్గుముఖం పట్టింది. దీంతో లంకల్లో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రభుత్వం వరద బాధితులకు కోసం నిత్యావసరాలను, బియ్యం, కూరగాయలను అందజేస్తోంది. పలుచోట్ల బుధవారం ప్రజాప్రతినిధులు వీటిని వరదబాధితులకు అందజేశారు. వారుమాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు.

రామచంద్రపురం : గోదావరి వరద బాధితులకు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కె.గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలో సుమారు 750 బాధిత కుటుంబాల కు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ ఉల్లిపాయలు, కేజీ నూనె, కేజీ బంగాళాదుంపలను మంత్రి చేతుల మీదగా అందజేశారు. అదేవిధంగా ఐలాండ్ గ్రామమైన శేరిలంక లోను వరద బాధితులకు నిత్యావసరాలు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి జగన్ వరద బాధిత ప్రాంతాల్లో వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారని అన్నారు. వైసిపి నాయకులు రేవు శ్రీను,పెట్ట శ్రీనివాసరావు, బత్తుల అప్పారావు గ్రామ సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు, తహశీల్దార్ వైద్యనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



శేరిలంకలో దాణా పంపిణీ చేస్తున్న మంత్రి వేణు



బి.దొడ్డవరంలో బియ్యం పంపిణిచేస్తున్న పి.గన్నవరం ఎంఎల్‌ఎ చిట్టిబాబు

రూ.75 వేలు విలువైన పశువుల దాణా పంపిణీ

ఐలాండ్ గ్రామమైన శేరిలంకలో వరద ముంపు గురైన పాడి రైతులకు రూ.75 వేలు విలువైన పశువుల దాణాను మంత్రి వేణు అందజేశారు. మొత్తం 81 మంది రైతులకు టిఎంఆర్ పశువుల దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఒ రామకృష్ణ, మండల పశు వైద్యాధికారి ఎం.కృష్ణార్జున, పేకేరు పశువైద్యులు సురేష్ బాబు, కాశి, రామరాజు సత్య ప్రసాద్, వలి తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు : వరద ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలైన పెదపట్నం లంకలో 184 కుటుంబాలకు బి. దొడ్డవరంలో 776 ప్రభుత్వం సరఫరా చేసిన ఒక్కొక్క రేషన్ కార్డుదారునికి 25 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్ ను బుధవారం ఎంఎల్‌ఎ పంపిణీ చేశారు. బి.దొడ్డవరంలో 60 మంది పాడి రైతులకు ఎండు గడ్డి, దాణా అందించినట్లు సర్పంచు చెల్లుబోయిన రామసుబ్రహ్మణ్యం తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పట్టిలింగం, పి.వి.ఎస్.రాజు ల పర్యవేక్షణలో గ్రామమంతా శానిటేషన్ చేపట్టామన్నారు. అప్పనపల్లిలో పంచాయతీ కార్యదర్శులు సూర్యనారాయణ రాజు, పిఎస్‌విఎస్.ప్రసాద్‌ల పర్యవేక్షణలో గ్రామమంతా శానిటేషన్ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ గెడ్డం మహాలక్ష్మి తెలిపారు. పెదపట్నంలో కార్యదర్శి తాడి ఏసుబాబు, మొగలికుదురు కార్యదర్శులు పర్యవేక్షణలో శానిటేషన్ చేపట్టినట్లు సర్పంచ్ గబ్బల దుర్గ నాగేశ్వరరావు తెలిపారు.

వరద సహాయక చర్యల నిమిత్తం సిబ్బంది ఏర్పాటు

అమలాపురం : గోదావరి వరద ఉధృతి మూలంగా జిల్లాలో 10 మండలాలలోని 36 గ్రామాలు, 4,550 కుటుంబాలలోని 10,612 మంది వరద ప్రభావానికి గురి అయ్యారని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వరదల నేపథ్యంలో జిల్లాలో ఒక ఇల్లు దెబ్బ తిందని, కోనసీమ జిల్లాలో 71 పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి, ముందుగా వరద ప్రభావానికి లోనైనా 32 పునరావాస కేంద్రాలను ప్రారంభించి సుమారుగా 81,943 ఆహార ప్యాకెట్లను సరఫరా చేశామన్నారు. సురక్షిత తాగునీరు ప్యాకెట్లు 2,08,000, 20 లీటర్ల సామర్థ్యం గల 22,400 క్యాన్లు ద్వారా సురక్షిత తాగునీరు సరఫరా చేశామన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతా లలో ముంపు బాధితుల ఆరోగ్య భద్రత, పరిరక్షణకై 78 వైద్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో ఒక ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాన్ని పి.గన్నవరం మండలంలో వరద సహాయక చర్యల నిమిత్తం నియమించామన్నారు. అదేవిధంగా నాలుగు ఎస్టీఆర్‌ఎఫ్ బృందాలను ముమ్మిడివరం, అయినవిల్లి, మామిడి కుదురు సఖినేటిపల్లి మండలాలలో వరద సహాయక చర్యల నిమిత్తం నియమించామన్నారు.

ఉద్యాన పంటలకు అపార నష్టం

ఆత్రేయపురం : గోదావరి శాంతించినప్పటికీ పంట పొలాలలో వరద నీరు తగ్గినప్పటికీ లంక రైతులకు అపార నష్టం వాటిల్లింది. ఉద్యాన పంటలు బొప్పాయి కింద మునగ కూరగాయల పంటలన్నీ వరదనీటికి పోవడంతో రైతు ఆవేదన చెందుతున్నాడు ఆరుగాలం శ్రమించి పంట చేతికి వచ్చే సమయానికి పకతి రైతును ఏదో విధంగా నష్టాలు బారిన పెడుతుంది ఎంత మేర పంట నష్టం వాటిని అధికారులు అంచనా వేసే పనుల్లో నిమగ్నమయ్యారు.



తాడిపూడి లంకలో కుళ్లిన బొప్పాయి తోట

పోషకాహార లోపాలను తగ్గించాలి

ప్రజాశక్తి-అమలాపురం

ఆరోగ్యకర సమాజ స్థాపన దిశగా పోషకాహార వ్యూహం ద్వారా 2030 నాటికి అన్ని రకాల పోషకాహార లోపాలను తగ్గించాలని లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించాయని పి.గన్నవరం ఎంఎల్‌ఎ కె.చిట్టిబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ పోషకాహార లక్ష్యాలను సకాలంలో చేరుకోవడానికి టి హెచ్ ఆర్ మరింత బలోపేతం చేయాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా టేక్ హోం రేషన్ పది రకాల సరకులతో ప్రత్యేక కిట్లు అంగన్‌వాడీ కేంద్రాల్లోని గర్భిణులు, బాలింతలకు పంపిణీకి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారి జివి.సత్యవాణి మాట్లాడుతూ అక్రమాలకు తావు లేకుండా ముఖ ఆధారిత గుర్తింపు హాజరు ద్వారా సరుకులు పంపిణీ యాప్ అను సంధానంతో నాలుగు కేటగిరీలకు వైయస్సార్ సంపూర్ణ కిట్లు అంద జేస్తున్నామని అన్నారు. ఏడు ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో గర్భిణులు 8,917మంది, బాలింతలు 7,832 మంది, మూడేళ్ల లోపు చిన్నారులు 40,224 మంది మూడు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులు 39,996 మంది వెరసి 96,969 మంది లబ్ధిదారులు జిల్లా వ్యాప్తంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో అదనపు డిఎంహెచ్ఒ సిహెచ్‌వి.భరత్ లక్ష్మి పురపాలక సంఘ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ఎంపిపి భాగ్యలక్ష్మి, బ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షులు పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోషన్ పక్వాడాతో మెరుగైన ఆరోగ్యం

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషన్ పక్వాడతో గర్భిణులకు, బాలింతలకు మెరుగైన ఆరోగ్యం సమకూరుతుందని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యుడు తోరాటి సీతామహాలక్ష్మి అన్నారు. చొప్పెల్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో జరుగుతున్న పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య అధ్యక్షతన పంచాయతీ వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు పోషకాహార నిమిత్తం అందజేసే ఆహారాన్ని లబ్ధిదారులందరూ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్యామ్ సుందర్, సూపర్‌వైజర్ వరలక్ష్మి, వైసిపి నేతలు దియ్యన పెద్దకాపు, జాంపోలు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ ఆహారాన్ని ప్రతీ గర్భిణి, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చొల్లంగి శివాలినీ అప్పాజీ అన్నారు. బుధవారం ఇందుపల్లి పరిధిలోని భట్లపాలెం అగ్నికులక్షత్రియుల ఏరియాలోని కోడ్ నెం.7 సెంటర్ లో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జి గోపాలరావు, ఎంపిటిసి సభ్యుడు కె.రాంబాబు, జిఎంఎస్‌కెలు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



చొప్పెళ్లలో పంపిణీచేస్తున్న ఎంపిపి తదితరులు

రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా అధికారి విచారణ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండల కేంద్రం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ బి.శ్రీనివాస్ బుధవారం విచారణ చేపట్టారు. ఈ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎంవి.ప్రసాద్‌రావు విధులు సక్రమంగా నిర్వహించకపోవడంతో క్రయ విక్రయ దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సబ్ రిజిస్ట్రార్ దిగుమతి జయరాజు ఆయన దృష్టి తీసుకెళ్లారు. అనంతరం సిబ్బందిని జిల్లా రిజిస్ట్రార్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పలు రికార్డులను పరిశీలించారు.

శరవేగంగా వ్యాపిస్తున్న కళ్లకలక

ప్రజాశక్తి-మండపేట

వానలు విరివిరిగా కురుస్తున్న నేపథ్యంలో గత వారం రోజుల నుంచి పలు వ్యాధులు ప్రబలుతున్నాయి. వాటిలో వైరస్ వల్ల వచ్చే కళ్లకలక ఒకటి. ఇది ప్రజలలో తీవ్రంగా వ్యాపిచెందుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఇది చిన్నారుల్లోనూ అధికంగా వ్యాప్తి చెందుతోంది. కళ్లకలక సోకిన వెంటనే కళ్లు ఎర్రబారి మంటపెడుతున్నాయనివ్యాధి సోకిన వారు అంటున్నారు. కంటినీ నలపరాదని వ్యాధిగ్రస్తమైన కళ్లు నలిపితే కంటి లోపల దెబ్బ తినే అవకాశం ఉందని తరచూ సబ్బుతో చేతులు, మొహం కడుక్కుంటూ విశ్రాంతి తీసుకోని, వైద్యులు సూచించిన చుక్కల మందులే వేసుకోవాలని వైరస్ వల్ల సోకే ఈ కళ్లకలక వ్యాధి వారం రోజుల్లో తగ్గుముఖం పడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి కంటి సంబంధిత వ్యాధుల చికిత్స కోసం ప్రజలు క్యూపడుతున్నారు. ఇప్పటివరకు ఈ వ్యాధికి సంబంధించిన ఈ వారం రోజుల్లో సుమారుగా 70 మంది చికిత్స కోసం వచ్చినట్లు వైద్యులు చెబుతున్నారు. సెల్ఫ్ ఐసోలేషన్ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టొచ్చని సూచిస్తున్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి


ప్రజాశక్తి-మామిడికుదురు

గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందని జెడ్‌పిటిసి సభ్యుడు కశిరెడ్డి అంజిబాబు అన్నారు. బుధవారం ఎంపిపి కుసుమ వనజ కుమారి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం జరిగింది. రహదార్లు మరమ్మతులు చేపట్టాలని, లో ఓల్టేజ్ సమస్యలు తీర్చాలని పలువురు ప్రజాప్రతినిధులు అధికా రులకు విన్నవించారు. సర్వ సభ్య సమావేశం కి గైర్హాజరు అవుతున్న అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకుంటు న్నారని ప్రశ్నించారు. రైల్వే లైన్ పనులు వల్ల గోదావరిలో వలకట్లు తొలగించారని దీనివల్ల మత్స్య కారులు ఉపాధి అవకాశాలు కోల్పోయారని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మగటపల్లి నుంచి గోగన్న మఠం వెళ్లే ప్రధాన రహదారికి రూ.2 కోట్ల10 లక్షల నిధులు మంజూరయ్యాయని త్వరలోనే టెండర్లు పిలిచి రహదారి నిర్మాణ పనులు చేపడుతామని అధికా రులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి భూపతి రాజు లక్ష్మి, ఎంపిడిఒ కె. వెంకటేశ్వరరావు, రాజోలు ఎఎం సి ఛైర్మన్ గుబ్బల రోజారమణి, సూపరిం టెండెంట్ కారు పల్లి వెంకటేశ్వ రరావు, సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు అడ బాల తాతకాపు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ప్రతి పేద కుటుంబానికి కుల, మతం భేదం లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. బుధవారం నడిపూడి గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి గడప..గడపకూ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు పట్ల లబ్ధిదారుల నుంచి స్పందనను తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు తమకు ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. సమస్యలు పరిష్కార దిశగా సంబంధిత అధికా రులు దృష్టి సారించాలన్నారు. తదుపరి స్థానిక రూరల్ పరిధిలోని భట్నవిల్లి లో హైటెక్ కాలనీలో నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. భట్నవిల్లి హైటెక్ కాలనీలో రూ.38.50 లక్షల అంచనా వ్యయంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, శెట్టిపేట లో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌సిలు బొమ్మి ఇశ్రాయెల్, కుడిపూడి సూర్య నారాయణ రావు, నడిపూడి సర్పంచ్ చెల్లిబోయిన నాని, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నడిపుడిలో వృద్ధురాలితో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్

జగన్నాయకులపాలెం లో గడప..గడపకూ..

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని జగన్నాయకుల పాలెం గ్రామంలో బుధవారం గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమకు ఉన్న సమస్యలను మంత్రివ దష్టికి తీసుకువచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ సాధే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'





డిసిసిబి మేనేజర్ మనోహర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

విధి నిర్వహణలో చేసిన సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి-కాట్రేనికోన

విధి నిర్వహణలో ప్రజలకు చేసిన సేవలు ఎల్లప్పుడూ గుర్తింపునిస్తాయని డిసిసిబి మేనేజర్ పీతల శ్రీనివాసరావు పేర్కొన్నారు. కాట్రేనికోన డిసిసిబి మేనేజర్‌గా పనిచేసి కె.గంగవరం బదిలీపై వెళుతున్న జిబి.మనోహర్‌కు వీడ్కోలు సభను బుధవారం సొసైటీ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శులు ఎర్రం శెట్టి రామచంద్రరావు, దంతులూరి రామకృష్ణంరాజు, అప్పారి సత్య ప్రేమేశ్వరరావు, కోటిపల్లి శ్రీరామ వరప్రసాద్, కోటిపల్లి సీతారామారావు, సుధా వెంకటేశ్వరరావు, గుత్తుల శ్రీనివాస్, ఎస్‌వి. సుబ్బరాజు, డిసిసిబి బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఫోటో ఉంది వాడగలరు.

అయిదుగురు దీప్తి విద్యార్థుల సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు

ప్రజాశక్తి-మామిడికుదురు

డిగ్రీ పూర్తి కాకుండానే, ఆరో సెమిస్టర్ రిజల్ట్స్ కోసం వేచి చూస్తున్న దీప్తి డిగ్రీ విద్యార్థులు అయిదుగురు సాఫ్ట్ వేర్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డివివి.సత్య నారాయణ తెలిపారు. వారిని కళాశాల సెమినార్ హాల్లో ఆయన బుధవారం ప్రత్యేకంగా అభినందిం చారు. ఆయన మాట్లాడుతూ ఈ నెలలో విప్రో నిర్వహించిన ప్రాంగణ పరీక్షల్లో విద్యార్థులు అర్హత సాధించి ఉద్యోగాలు పొందారన్నారు. వాళ్ళని సెప్టెంబర్ మొదటి వారంలో విధుల్లోకి రావాలని ఆ సంస్థ నుంచి వాళ్ళకి నియామక ఉత్తర్వులు వచ్చాయన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు సాధించిన తిరుమల మేఘన (కేశనపల్లి- తూర్పుపాలెం), ఉండ్రు ప్రియ (మామిడికుదురు), పిచ్చుక శ్రావ్య నాగదేవి (మానేపల్లి), చప్పిడి హిమవర్షిత (పాలగుమ్మి), మడపర్తి దేవి (శివకోడు) లకు ప్రిన్సిపల్ నియామక పత్రాలను అందజేశారు. వారికి కళాశాల తరపున బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మోకా రంగారావు, కోడూరి వెంకటేష్, వాసంశెట్టి నాగరాజు, డాక్టర్ విజయ్ సత్య ప్రసాద్ యర్రంశెట్టి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిసున్న ప్రిన్సిపల్

మృతుని కుటుంబానికి ఆటో యూనియన్ సాయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లి పంచాయితీ వాడపర్రుకు చెందిన ఆటో డ్రైవర్ కడిమి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెం దాడు.మృతుని కుటుంబానికి బుధ వారం ఆటో డ్రైవర్‌ల యూనియన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు, బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో ఆటోయూనియన్ నాయకులు బడుగు గణేష్, గెద్దాడి శివ, దుర్గ బాబు, రవి, అర్జున్, దొరబాబు, నాని, రమేష్, ఏసుబాబు, లహరి పాల్గొన్నారు.



సాయంఅందిస్తున్నఆటోయూనియన్‌నాయకులు

పిఎసిఎస్‌లకు నూతన కార్యవర్గాలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వ్యవసాయ పరపతి సంఘాలకు నూతన కార్యవర్గాలను నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవ్ చౌదరి ఉత్తర్వులు జారీ చేశారు. బండారులంక రాజగోపాల సంఘానికి ముగ్గురు సభ్యులతో కమిటీని నియమించారు.ఈ కమిటీలో కండిబోయిన వెంకటేశ్వర రావును ఛైర్‌పర్సన్ గా నియమించగా పాత వారినే తిరిగి సభ్యులుగా నియమించారు. వారిలో మచ్చా గంగారావు, బోజనపల్లి వెంకట సూర్య గణేష్ ఉన్నారు. ఇక అమలాపురంలోని కళావెంకట్రావు సొసైటీ ఛైర్‌పర్సన్‌గా తోట శ్రీనివాసరావు, సభ్యులుగా మట్టపర్తి నాగేంద్రరావు, నాగాబత్తుల రాజారావులను నియమించారు. ఇందుపల్లి పిఎసిఎస్ ఛైర్‌పర్సన్‌గా జొన్నవిత్తుల పార్వతి దేవి, సభ్యులు గా యనమదల దుర్గా వినయ్ కుమార్, బొంతు రామచంద్రరావు లను నియమించారు. వన్నె చింతలపూడి పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ గా కలిదిండి వెంకట సత్య సూర్యనారాయణ రాజు, సభ్యులుగా పరమట గోపాలరావు, పరమట రామకృష్ణ లను నియమించారు.

డయాలసిస్ బాధితురాలికి పింఛన్ అందజేత

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని 8వ వార్డులో నూతనంగా మంజూరైన డయాలసిస్ పెన్షన్ రూ.10వేలు బాధితుడు ముమ్మిడివరపు నాగమణికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ తో కలిసి బుధవారం అందజేశారు. కష్టకాలంలో ఉన్న తమ కుటుంబాన్ని పింఛన్ ఇచ్చి ఆదుకున్న సిఎం జగన్‌కి నాగమణి కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ జెసియెస్. కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, వైసిపి నాయకులు మందపల్లి సుధాకర్ రావు పాల్గొన్నారు.



పింఛన్ అందిస్తున్న ఛైరపర్సన్ రాణి

6 నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెంలో సత్య సాయి సేవా కేంద్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి టెన్త్ చదివిన వారికి ఉచితంగా కంప్యూటర్ డిసిఎ కోర్సులకు శిక్షణకు కొత్త బ్యాచ్ ప్రారంభమ వుతుందనిసేవా సంస్థల డివిజనల్ కన్వీనర్ మన్యం పర్వత వర్ధనరావు బుధవారం తెలిపారు. శిక్షణ తీసుకునేవారు 6న జరిగే అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

ప్రజాశక్తి-మండపేట

స్వాతంత్ర్య సమరయోధులు, మువ్వెన్నెల జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించారు. పింగళి చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాకణిక్యాంబ విద్యార్థులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..**ఆత్రేయపురం** జాతీయ జెండా రూపకర్త స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య జయంతి వేడుకలు బుధవార మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ నాతి బుజ్జి తదితరులు పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమములో పరిపాలనాధికారి టివి.సురేంద్ర రెడ్డి, ఎపిఒ కె.విజయ భారతి, సీనియర్ సహాయకులు పి.అనిల్, జూనియర్ సహాయకులు డి.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మువ్వన్నెల జెండాతో విద్యార్థులు

గ్రామీణ ప్రాంతాల భద్రతే ధ్యేయం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గ్రామీణ ప్రాంతాల ప్రజల భద్రతే తమ ధ్యేయం ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ అన్నారు ఆయన బుధవారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గామాలలోఇటీవల దొంగతనాలు అధికంగా జరుగుతున్న కారణంగా మండల ప్రజల భద్రత దష్ట్యా స్థానిక మహిళా పోలీస్ మరియు వాలంటీర్లు సహాయంతో 15,000 మందికి పైగా మండల ప్రజలను వాట్సాప్ గ్రూప్ ద్వారా అనుసంధానం చేసి వీడియోస్ రూపంలో అవగాహన కార్యక్రమాలను రూపొందించారు. సచివాలయ మహిళా పోలీసులు ఇంటింటికి వెళ్లి నేరుగా భద్రతా అంశాలపై స్వయంగా అవగాహన కల్పిస్తున్నట్లు అని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహాయంతో మండలంలోని ప్రతి గ్రామంలోనూ భద్రతా అంశాలపై అవగాహన కలిగే విధంగా " టాం టాం " లు వేయిస్తామన్నారు. మండల ప్రజలు ఇల్లు విడిచి దూర ప్రాంతాలకు వెళితే మీ విలువైన వస్తువులను లాకర్ నందు భద్రపరుచుకుని స్థానిక మహిళా పోలీస్ కు కాని, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారాన్ని తెలియజేయాలన్నారు.



మోడరన్ దూర విద్యా సమాచార కేంద్రం

'ఎన్‌యు' దూర విద్యాకోర్సులకు గడువు పెంపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

దూరవిద్యా విధానం ద్వారా డిగ్రీ, పీజీ కోర్స్ లుఅభ్యసించాలనుకునే వారికి మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ద్వారా దూర విద్యా విధానంలో అడ్మిషన్స్ ప్రక్రియ గడువును ఈ నెల అనగా ఆగష్టు 25 వరకు పెంచినట్లు మోడరన్ అధినేత లయన్ జివి.రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గలవారు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ పి.సత్యనారాయణ ను సంప్రదించాలని, అలాగే 92931 64798,08857242489 ఫోన్ నంబర్స్ ద్వారా సమాచారం పొందవచ్చున్నారు.

'కాంగ్రెస్ తోనే సుస్థిర పాలన'

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సమగ్రత, సుస్థిర పాలన ఒక్క కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుందని ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం అన్నారు.చల్లపల్లిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకర రావు అధ్యక్షతన పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను తెలుపుతూ చల్లపల్లి నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీని ఎఐసిసి కోఆప్షన్ సభ్యులు చీకట్ల అబ్బాయి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ అయితాబత్తుల సుభాషిని,మాజీ ఎంపిపి జోగి అర్జునరావు, ఎపిసిసి సభ్యురాలు దోనిపాటి విజయలక్ష్మి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో సిసి కెమెరాల ఏర్పాటు

ప్రజాశక్తి-మండపేట

దాతల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రూరల్ ఎస్ఐ బి. శివకృష్ణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, నేరస్తులను పట్టుకునేందుకు పోలీసులకు ఎంతగానో సిసి కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణ, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రధాన సెంటర్లలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన నైట్ విజన్ సిసి కెమెరాల వివరాలను వాటి పనితీరును వివరించారు.

తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరంలో తల్లిపాల వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్‌వైజర్లు జిఎన్ఎస్.వేణి, రత్నకుమారిలు మాట్లాడుతూ బిడ్డలకు తల్లిపాలతో పూర్తి పోషకాలు, వ్యాధి నిరోధక శక్తి లభిస్తాయన్నారు. తల్లిపాల విశిష్టతను వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. అంతేకాకుండా మండపేట పట్టణ, ద్వారపూడి, కేశవరం, ఇప్పనపాడు తదితర గ్రామాల్లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు వజ్రం, రాణి, విజయ కుమారి, పద్మ, సుజాత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

భర్త దాడిలో భార్య మృతి

ప్రజాశక్తి-రాజోలు

భర్త చితకబాదడంతో ఆమె మెడ విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శివకోడులో చోటు చేసుకుంది. పోలీసులు, మృతురాలు కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం అల్లవరం మండలం, కొమరగిరిపట్నంకు చెందిన వాణి మనీషా (25)కు శివకోటి కందికట్టు వారి గ్రూప్‌కు చెందిన బళ్ల విజయకుమార్‌తో 2015 వివాహం అయ్యింది. అప్పటి నుంచి తన కుమార్తెను విజయకుమార్ చిత్ర హింసలకు గురి చేసేవాడని మనీషా తండ్రి పాలమూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 28న తన కుమార్తె కింద పడిపోయి ఉన్న ఫోటోలను తనకు వాట్సప్‌లో పంపారన్నారు. వెంటనే వెళ్లే అపస్మారక స్థితిలో ఉన్న మనీషాను ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. పరిస్థితి విషమించి ఆమె 30న మరణించింది. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు భర్త విజయకుమార్‌పై రాజోలు ఎస్.ఐ పట్నీ హత్య కేసు నమోదు చేశారు. మనీషకు నాలుగేళ్ల, ఏడాదిన్నర అబ్బాయిలు ఉన్నారు.

వరకట్న వేధింపులతో ఆత్మహత్య

ప్రజాశక్తి - తాళ్లరేవు

అదనపు కట్నం వేధింపులతో వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ పి.శ్రీనివాస్ కుమార్ తెలిపిన వివరాలివి. గాడిమొగ పంచాయతీ పెదవలసల చెందిన కస్తూరి మహాలక్ష్మి (20)కు రామన్నపాలెంకు చెందిన పంతాడి సూరిబాబుకు 2021లో వివాహమయ్యింది. వారికి 11 నెలల బాబు ఉన్నాడు. భర్త అత్తమామలు నిత్యం వేధింపులకు గురి చేయడంతో మహాలక్ష్మి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

ఎరువుల అక్రమ నిల్వలు సీజ్

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఉండూరు పరిధిలోని మామిళ్ల దొడ్డి పంట పొలాల సమీపంలో అక్రమంగా నిల్వ చేసిన ఎరువుల బస్తాలను అధికారులు బుధవారం పట్టుకున్నారు. పంట పొలాల మధ్య భారీగా ఎరువుల నిల్వలు ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు మండల వ్యవసాయ అధికారి ఐ.సత్య స్థానిక పోలీసుల సాయంతో ఆకస్మికంగా దాడులు జరిపారు. సుమారు రూ. లక్ష విలువైన 86 ఎరువుల బస్తాలను సీజ్ చేశారు. ఈ దందాను నడిపిస్తున్న వ్యక్తులు ఎరువుల బస్తాలను వదిలిపెట్టి పరారయ్యారు. ఈ కేసును సామర్లకోట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సినిమా టీమ్

'ఉలిక్కిపడిన ఉప్పాడ' షూటింగ్ పూర్తి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మత్స్యకారుల జీవితాలను అర్థం పట్టే విధంగా ఉలిక్కిపడిన ఉప్పాడ సినిమా ఉంటుందని ప్రముఖ నటుడు గౌతమ్‌రాజ్, దర్శకుడు సాయికుమార్, సినీనటి నైనా పేర్కొన్నారు. బుధవారం కాకినాడ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ భవనంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సినిమాను మూడు నెలపాటు తీశామన్నారు. బుధవారంతో సినిమా షూటింగ్ పూర్తయిందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే యదార్థ సంఘటన ఆధారంగా సినిమా తీసినట్టు చెప్పారు. మత్స్యకారుల జీవనంపై ఈ చిత్రంలో సన్నివేశాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో నిర్మాత ఉదయ్ కిరణ్, నటులు భారత్, శ్రీరామ్, వెంకట్, కల్కి, గంగాధర్ పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంచాలి

ప్రజాశక్తి-కాకినాడ

పాఠశాల, కళాశాలలో సనాతన ధర్మాన్ని ప్రారంభిస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొట్టుసత్యనారాయణ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.రాము, ఎం.గంగా సూరిబాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆగస్టు 6 నుంచి అన్నవరం నుంచి పాఠశాల, కళాశాలల్లో సనాతన ధర్మ ప్రచారం కార్యక్రమం చేస్తామని ప్రకటించడం దారుణమన్నారు. భిన్న మతాలు భిన్న సంస్కృతులకు చెందిన విద్యార్థులు చదువుతూ ఉంటారని వారందరిలో శాస్త్రీయ దక్పథాన్ని, లౌకిక వాదాన్ని పెంపొందించాలి తప్ప మత కార్యక్రమాలు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం పిల్లంక పరిధిలోని కొత్తలంకలో వరదల్లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్న వారికి బుధవారం వైసిపి నాయకులు శ్రీనురాజు ఆధ్వర్యాన సాయం అందించారు. నాయకులు చింతలపాటి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో 600 మంది వరద బాధితులకు చికెన్ బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు కూరాటి శ్రీకష్ణ, వైస్ ప్రెసిడెంట్ కాగిత రాజు, ఎంపిటిసి మోర్తా బీమా భాయ్, గ్రామ కమిటీ కన్వీనర్ కె.కృష్ణరాజు, సాగి బొజ్జి రాజు, సాగి హరిబాబు, సాగి కుమార్ రాజు, కోరుకొండ చంటి, కూరాటి వాసు, శివరామరాజు, అంగన్వాడీ వర్కర్ సుజాత, వాలంటీర్ గోపాలకష్ణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి మండలం మురారి గ్రామ శివారు జాతీయరహదారి పోలవరం వంతెనపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలివి.. మురారి గ్రామానికి చెందిన శివ గండేపల్లి వైపు నుంచి వస్తున్నాడు. ఈ సమయంలో మురారి నుంచి జగ్గంపేట వైపు వెళ్లే ప్రొక్లెయినర్ అతనిని ఢీకొంది. ఈ ప్రమాదంలో శివకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం చేసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నట్లు సమాచారం.

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం చెందిన బద్రి వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందాడు. మృతిని కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప బుధవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు ఆరిగెల నానాజీ నాయకులు రవణం మధు,పెయ్యల దుర్గారావు,సలాది శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

యానాం వార్తలు


నివాళి అర్పిస్తున్న ఆర్ఎఒ, అధికారులు

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

ప్రజాశక్తి- యానాం

స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్డులోని ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముగం, మున్సిపల్ మేనేజర్ ఖండవల్లి రామకృష్ణ, కొల్లు ప్రసాద్, రాజు పాల్గొన్నారు.

నేడు తాగునీటికి అంతరాయం

ప్రజాశక్తి - యానాం

యానాం టౌన్ వాటర్ వర్క్స్‌లో నిర్వహణ పనులు జరుగుతున్నందున గురువారం సాయంత్రం తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజా పనుల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు కాళ్ళ నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మెట్టకూరు, గోపాల్ నగర్, అంబేద్కర్ నగర్, ఫ్రాన్స్ తిప్ప, కురసాంపేట ప్రాంత వినియోగదారులు సహకరించాలని కోరారు. నీటిని వథాగా వాడరాదని సూచించారు.

ఎల్‌డిసి పరీక్ష కేంద్రాల కోసం పరిశీలన

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ శాఖల్లో లోయర్ డివిజన్ క్లర్క్ (ఎల్‌డిసి)లు, స్టోర్ కీపర్ గ్రేడ్-3 పోస్టుల భర్తీకి ఈనెల 27న రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో రాత పరీక్ష నిర్వహణ కేంద్రాలు ఏర్పాటు కోసం కనకాలపేట ప్రభుత్వ పాఠశాల, చైతన్య స్కూల్, ఎస్ఆర్‌కె ఆర్ట్స్ కళాశాలలను బుధవారం ఆర్ఎఒ మునిస్వామి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎస్ఆర్‌కె.ప్రిన్సిపల్ వరుగు భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుదుచ్చేరికి ప్రయివేటు బస్సు సర్వీస్ ప్రారంభం

ప్రజాశక్తి - యానాం

యానాం నుంచి పుదుచ్చేరికి డైరెక్ట్ బస్సు సర్వీస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ప్రజల నుంచి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చారని దాని దృష్ట్యా శ్రీకృష్ణ ట్రావెల్స్ ప్రైవేట్ సంస్థతో మాట్లాడి 36 సీట్ల వాల్వో స్లీపర్ క్లాస్ బస్సును బుధవారం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 4:30 గంటలకు యానాం న్యూ బస్టాండ్ నుండి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:30 గంటలకు పుదుచ్చేరికి చేరుకుంటుందని అన్నారు. వివిధ పనులకు పుదుచ్చేరికి వెళ్లే ప్రయాణికులకు ముఖ్యంగా విద్యార్థులకు ప్రయాణం సులభంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా శ్రీకష్ణ ట్రావెల్స్ యాజమాన్యానికి కతజ్ఞతలు తెలిపారు. బస్సు సదుపాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ ఆన్‌లైన్ సర్వీసులు ప్రారంభం

ప్రజాశక్తి - యానాం

యానాం విద్యుత్ వినియోగదారుల విద్యుత్ సమస్యల పరిష్కరించేందుకు ఆన్‌లైన్ సర్వీసులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ ఇంజనీరు లంక కృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు నూతన సర్వీసులు, లోడ్ పెంచడం, తగ్గించడం, క్యాటగిరి మార్చడం, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు ఇతర సర్వీసుల కోసం www.electricity.py.gov.in///www.pedservices.py.gov.in వెబ్ సైట్‌లలో అప్లై చేసి ఆ అప్లికేషన్‌ను విద్యుత్ శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఆగస్టు1 నుంచి ఈ సర్వీస్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. గృహ వినియోగదారులు, షాపులు, కంపెనీల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సిఎం వైఎస్.జగన్ చిత్రపటానికి వైసిపి నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వైసిపి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాదా గోవింద కుమార్, రాయుడు గంగాధర్, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ మాట్లాడారు. బిసిలకు అత్యంత ప్రాధాన్యత కల్పించింది వైఎస్.జగన్ ప్రభుత్వం అన్నారు. 56 బిసి కార్పొరేషన్లు, మూడు రాజ్యసభ, ఐదు మంత్రి పదవులు కల్పించి బిసిలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. అటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కించపరుస్తూ ప్రజలలో మనుగడ కోల్పోతున్న టిడిపి మనుగడ కోసం కొంతమందిని రెచ్చగొట్టి ఇటువంటి కార్యక్రమాలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకన్న, ధూళిపూడి బాబి, పంపన రామకృష్ణ, రెడ్డి సతీష్, రెడ్డి నాగు, శ్రీనివాసరెడ్డి, అంజిబాబు, సిహెచ్.చలపతి, బొంతు మోహన్, అన్నవరం, రేవు మల్లీశ్వరి, పరమేశ్వరరావు మల్లేష్, సర్పంచులు వెంటపల్లి నూకరాజు, శాఖ శంకరుడు పాల్గొన్నారు.

హైవే హోటల్స్‌లో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గండేపల్లి

జాతీయ రహదారిపై ఆనుకుని ఉన్న దాబా హోటల్స్ యాజమాన్యం రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వై.గణేష్ కుమార్ తెలిపారు. బుధవారం హైవేపై ఉన్న అన్ని దాబా హోటల్స్ యజమానులకు ఎస్ఐ గణేష్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. రాత్రి 10:30 గంటలకు హోటల్స్ అన్నీ మూసివేయాలన్నారు. దాబాల్లో అక్రమ మద్యం అమ్మకాలు, మందు తాగే వారిని అనుమతించడం చేయకూడదన్నారు. అలా చేసే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడేందుకు గుర్తుతెలిన వ్యక్తులు హోటల్స్ వద్దే ఎక్కువ సమయం ఎక్కువ గడుపుతున్నారని, అటువంటి వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలన్నారు.

పోషకాహార కిట్లను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

గర్భిణులు, బాలింతల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ-ఇంటికే రేషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాల్లో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, ఇంటికే రేషన్ కార్యక్రమం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జాయింట్ కలెక్టర్ ఇలక్కియ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు టి.ఆదిలక్ష్మి, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, కాకినాడ పట్టణ మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, కాకినాడ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కె.ప్రవీణ తదితరులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కె.ప్రవీణ, జిల్లా శిశు సంరక్షణ అధికారి సిహెచ్.వెంకటరావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ డి.పుష్పమణి, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, డిఎస్ఒ ఎంవి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాలువలో పూడిక తొలగింపు

ప్రజాశక్తి -కరప

రైతుల ఫిర్యాదుతో పంట కాలువలోని గుర్రపు డెక్క, చెత్త తొలగించినట్టు తహశీల్దారు పి.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ భూములకు నీరు సక్రమంగా విడుదల కావడం లేదని కురాడ గ్రామ రైతుల ఫిర్యాదుపై ఎంఎల్ఎ కురసాల కన్నబాబు ఆదేశాల మేరకు నీటి పారుదల అధికారుల సమన్వయంతో కురాడ, చినమామిడాడలో పర్యటించారు. చింతపల్లి లాకుల వద్ద సంపర బోది కాలువలో పెరుకుపోయిన చెత్తను తొలగించారు.

ఫోటో 1.సంపర బోది కాలువ వద్ద చెత్తను తొలగించుట .

2. చింతపల్లి లాకు వద్ద చెత్తను తొలగిస్తున్న సిబ్బంది.

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -కరప

మండలంలో వివిధ గ్రామాల్లో వాలంటరీ పోస్టులు ఖాళీలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ కె.అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొర్రిపూడి గ్రామంలో 2, నడకుదురులో ఒకటి, వేములవాడలో ఒకటి వాలంటీర్ పోస్టు ఖాళీలు ఏర్పడ్డాయన్నారు. ఈ గ్రామాల్లో అర్హులైన అభ్యర్థులు ఈ నెల ఐదు నుండి ఎనిమిదవ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సెలక్షన్ కమిటీ ఎంపిక చేసిన వాలంటీర్లకు ఈ నెల 16వ తేదీన ఆమోద పత్రాలు అందిస్తామన్నారు.

సహకార సంఘ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కాజులూరు

రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ సహకార సంఘం అభివృద్ధి పథంలో నడిచేలా కృషి చేస్తామని సంఘం అధ్యక్షుడు తొగరు చంద్రశేఖర్ అన్నారు. బుధవారం సహకార సంఘ భవనంలో నూతనంగా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ విలేకరులతో బిసి సంక్షేమ సమాచార సినిమాటోగ్రఫీ మంత్రి వేణుగోపాలకష్ణ తనపై నమ్మకంతో సహకార సంఘ అధ్యక్షులుగా నియమించారన్నారు. చంద్రశేఖర్‌ను యువనేత చెల్లుబోయిన నరేన్, డివి.నరసింహారాజు, వి.రామకష్ణంరాజు, దాట్ల విజయ గోపాలరాజు తదితరులు అభినందించారు.

రత్నగిరిపై పలువురు ఉద్యోగుల బదిలీలు

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం దేవస్థానంలో వివిధ కేడర్ల ఉద్యోగులందరికీ మంగళవారం అంతర్గత బదిలీలు పారదర్శకంగా జరిగాయి. దీంతో కొంతమంది ఉద్యోగుల్లో అసంతృప్తి నెలకొందని వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. పలువురు ఉద్యోగులు ఇప్పటివరకు ఆయా విభాగాల్లో ఏళ్ల తరబడి పని చేస్తున్నారు. దీని వల్ల కొంతమందిలో అలసత్వంతో అవినీతికి అలవాటు పడుతున్నారని పలు ఫిర్యాదులు దేవదాయ శాఖ కమిషనర్‌కు వెళ్లాయంటున్నారు. వారికి చెక్ పెట్టాలనే ఉద్దేశంతో ఇటీవల కమిషనర్ కార్యాలయం నుండి దేవాలయాల్లో ఆయా విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులను ప్రతి మూడు నెలలకు ఒకసారి అంతర్గతంగా బదిలీలు చేయాలని ఆదేశాలందాయి. ఈ నేపథ్యంలోనే దేవస్థానం ఎస్.ఆజాద్ భారీ స్థాయిలో ఒకేసారి కింద నుండి పై స్థాయి వరకు ఉద్యోగులను బదిలీ చేశారు.

ఇళ్ల వద్దకే పోషకాహార కిట్లు

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు వారి కుటుంబ సభ్యుల అభియిష్టాన్ని పరిగణనలోకి తీసుకుని టేక్ హెూం రేషన్ (టీహెచ్ఐర్) కింద పోషకాహార కిట్లను ఇళ్ల వద్దకే అందిస్తారని హోం మంత్రి తానేటి వనిత తెలిపారు. ఈ కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారన్నారు. స్థానిక లీటరరీ క్లబ్‌లో మహిళా అభివృద్ధి శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పౌష్టికాహారాని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ విధానం వల్ల ఎలాంటి అక్రమాలకు తావుండదన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. జెసి తేజ్‌భరత్‌తో కలిసి చిన్నారులకు గోరుముద్దలు తినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారి, ఐసిడిఎస్ పీడీ కె.విజయకుమారి, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్లు మన్నే పద్మ, గండ్రోతు అంజలీదేవి, ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ జక్కంపూడి కిరణ్, జిల్లా పౌర సరఫరాల అధికారి కె.విజయభాస్కర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ఎ.కుమార్, మున్సిపల్ కమిషనర్, బి. శ్రీకాంత్, తహశీల్దార్ బి.నాగరాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.


మణిపూర్ దమనకాండపై నిరసన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

భారత రిపబ్లిక్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కళాశాలల విద్యార్థులు మణిపూర్ లో జరిగిన హింసకాండకు నిరసనగా బుధవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆర్‌పిఐ జిల్లా అధ్యక్షులు గిడ్డి జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ ఈ దేశంలో సుమారు 70 రోజులుగా మణిపూర్లో జరిగిన ఘటనలపై సిబిఐ విచారణ జరుగుతున్న నేపథ్యంలో హింసకాండ బాహ్య ప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్ నిలిపేసిన సిఎంను రాజీనామా చేయించాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గ కన్వీనర్ పంతగడి నరసింహమూర్తి, చీకురమల్లి శ్రీనివాస్,మోర్త ధనకాసులు, వివిఎస్ ఎన్ఆర్.జూనియర్ కళాశాల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

ప్రజాశక్తి - తాళ్లరేవు


పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ

ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. జి.వేమవరం పంచాయతీ మట్లపాలెం కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధి కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, వైసిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద కుమార్, రాయుడు గంగాధర్, టిల్లపూడి నాగేశ్వరరావు, ధూళిపూడి బాబీ, దెయ్యాల సత్యనారాయణ , యర్రంనీడి అప్పారావు మట్టా లింగమూర్తి, శ్రీపాదం శ్రీనివాస్, వార్డు సభ్యులు దెయ్యాల బాలముని కుమారి, కొప్పిశెట్టి వెంకట్, పినపోతు స్వామి, రేవు మల్లేశ్వరి, పెయ్యల మంగేష్, పోతుల రత్నకుమారి, మైదు హరిబాబు, కామాడి మాతరాజు, వాసంతి పాల్గొన్నారు.